# నకిలీ పత్రాలతో ఎస్‌బీఐకి రూ.4.8కోట్ల కుచ్చుటోపీ

## బ్యాంక్ మాజీ మేనేజర్ సహా 8 మంది అరెస్ట్

సిటీబ్యూరో, నవంబర్ 7(నమస్తే తెలంగాణ): బ్యాంక్ అధికారి సహకారంతో నకిలీ పత్రాలు సృష్టించడమే కాకుండా.. ప్రభుత్వ ఉద్యోగులమంటూ నకిలీ పే స్లిప్‌లు పెట్టి ఎస్‌బీఐ బ్యాంక్ నుంచి రూ.4.8 కోట్ల రుణం తీసుకుని మోసగించిన 8 మందిని సైబరాబాద్ ఈఓడబ్ల్యూ పోలీసులు గురువారం అరెస్టు చేశారు. ఈఓడబ్ల్యూ డీసీపీ కె.ప్రసాద్ కథనం ప్రకారం.. ఎస్‌బీఐ సనత్‌నగర్ బ్రాంచ్‌లో మేనేజర్‌గా పనిచేసిన కార్తిక్ రాయ్ తన అధికారాన్ని దుర్వినియోగం చేసి 2020– 2023 మధ్య కాలంలో బ్యాంకు ఖాతాదారులకు సంబంధించిన ఫిక్స్‌డ్ డిపాజిట్లు, మ్యూచువల్ ఫండ్ స్కీమ్, మరణించిన వారికి సంబంధించిన క్లైమ్స్ నిధులే కాకుండా ఇతరులకు మంజూరైన రుణాలకు సంబంధించిన డబ్బును వారి అనుమతి లేకుండా థర్డ్ పార్టీకి మళ్లించాడు. ఫోర్జరీ సంతకాలతో సృష్టించిన నకిలీ పత్రాలు, ప్రభుత్వ ఉద్యోగాలకు సంబంధించిన బోగస్ పే స్లిప్‌లపై ఎలాంటి విచారణ లేకుండానే కోట్ల రూపాయల రుణాలు మంజూరు చేశాడు. ప్రతి లోన్‌పై 5శాతం కమీషన్ తీసుకున్నాడు. ఈ క్రమంలో మట్టే పల్లి శ్రీశాంత్ తెలంగాణ స్టేట్ రెసిడెన్షియల్ స్కూల్ అండ్ కాలేజస్ ఫర్ గర్ల్స్ ఉద్యోగిగా నకిలీ పే స్లిప్‌తో సనత్‌నగర్ ఎస్‌బీఐ నుంచి అప్పటి మేనేజర్ కార్తిక్‌రాయ్ సహకారంతో రూ.15 లక్షల రుణం పొందాడు. పోలె విశాల్ సైతం రూ.15 లక్షల రుణం తీసుకున్నాడు. ఈ విధంగా రూ.4.8 కోట్ల వరకు బ్యాంకుకు కుచ్చుటోపీ పెట్టారు. ఈ కుంభకోణంలో దాగల రాజు రుణ గ్రహీతలను ఎంపిక చేయడం, సుధాన్షు శేఖర్ అవసరమైన నకిలీ డాక్యుమెంట్స్‌ను సృష్టించడం, ఎండీ వాజీద్ నకిలీ రుణగ్రహీతలను సమన్వయం చేయడం, వారికి సునీల్‌కుమార్ సహకరించడం, భాస్కర్‌గౌడ్ సంబంధిత రబ్బర్ స్టాంపులు చేసి ఇచ్చాడు. ఫోర్జరీ, నకిలీ సాలరీ స్లిప్పులు, ఐడీ కార్డులను సృష్టించడం తదితర నేరాలకు పాల్పడ్డారు. కార్తిక్ రాయ్ ఉద్యోగ విరమణ పొందిన తరువాత అతడి వ్యవహారం బయటపడింది. ప్రస్తుత మేనేజర్ రామచంద్ర రాఘవేంద్ర ప్రసాద్ ఫిర్యాదు మేరకు సనత్‌నగర్ పోలీసులు కార్తిక్ రాయ్‌ను అరెస్టు చేశారు. తదుపరి దర్యాప్తు ఈఓడబ్ల్యూ పోలీసులు చేపట్టారు. నకిలీ పత్రాలతో రుణాలు పొందడం, వారికి సహకరించిన మరో 8 మంది నిందితులను గురువారం అరెస్టు చేశారు. సైబరాబాద్ పోలీసు కమిషనర్ అవినాశ్ మహంతి ఆదేశాల మేరకు ఈఓడబ్ల్యూ డీసీపీ ప్రసాద్ పర్యవేక్షణలో ఏసీపీ రవీందర్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# నగరంలో డ్రగ్స్ దందా

## ముగ్గురి అరెస్ట్.. రూ.3.50 లక్షల విలువైన హెరాయిన్ స్వాధీనం



సిటీబ్యూరో, నవంబర్ 7 (నమస్తే తెలంగాణ): వెస్ట్‌బెంగాల్ కేంద్రంగా నగరంలో నడుస్తున్న డ్రగ్స్ దందా గుట్టును ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డీటీఎఫ్ పోలీసులు రట్టు చేశారు. ఈ కేసులో ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసి, వారి వద్ద నుంచి రూ.3.50లక్షల విలువ చేసే హెరాయిన్ డ్రగ్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఆబ్కారీ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ వి.బి.కమలాసన్‌రెడ్డి కథనం ప్రకారం.. వెస్ట్‌బెంగాల్‌కు చెందిన అజ్మల్ హుస్సేన్, నూర్ ఆజం ఖాన్, ఎస్‌కే. సూరజ్ బతుకుదెరువు కోసం నగరానికి వలస వచ్చారు. శేరిలింగంపల్లి పరిసర ప్రాంతాల్లో కూలీ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నారు. కూలీ పనులతో వచ్చిన డబ్బు సరిపోకపోవడంతో డ్రగ్స్ వ్యాపారం చేయాలని నిర్ణయించుకున్నారు. ఇందులో భాగంగా తమ సొంత రాష్ట్రంలోని మాల్దా ప్రాంతం నుంచి గ్రాము హెరాయిన్‌ను రూ.వెయ్యి చొప్పున కొనుగోలు చేసి, నగరంలో రూ.5000లకు గ్రాము చొప్పున విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ఈ మేరకు సమాచారం అందుకున్న శంషాబాద్ డీటీఎఫ్ పోలీసులు గురువారం శేరిలింగంపల్లి లవ్ బోర్న్ కాలనీలో దాడులు జరిపి డ్రగ్స్ విక్రయిస్తున్న ముగ్గురు నిందితులను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకుని అరెస్టు చేశారు. నిందితుల వద్ద నుంచి రూ.3.50 లక్షల విలువ చేసే 70 గ్రాముల హెరాయిన్‌ను స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు. ఈ కేసును ఛేదించి, నిందితులను పట్టుకున్న డీటీఎఫ్ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్‌కుమార్, ఎస్ఐ శ్రీకాంత్, నెహ్రూ, గణేశ్, శేఖర్‌ను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ కమలాసన్‌రెడ్డి అభినందించారు.

# శిశువును అపహరించేందుకు యత్నించిన మహిళ అరెస్టు

సుల్తాన్‌బజార్, నవంబర్ 7: సుల్తాన్‌బజార్‌లోని ప్రభుత్వ ప్రసూతి దవాఖానలో నవజాత శిశువును అపహరించేందుకు యత్నించిన ఓ మహిళను గురువారం అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించారు. సుల్తాన్‌బజార్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసాచారి, ఎస్ఐ అంకం నరేశ్ వివరాలను వెల్లడించారు. రెయిన్ బజార్ ప్రాంతానికి చెందిన అస్కారి బేగం(45)ఇండ్లలో పనిచేస్తూ జీవనం సాగిస్తున్నది. ఆమె కూతురు ఫాతిమా బేగం ప్రసవం కోసం కోఠిలోని సుల్తాన్‌బజార్ ప్రభుత్వ ప్రసూతి దవాఖానలో చేరింది. కూతురి వద్ద సహాయకురాలిగా ఉండేందుకు అస్కారి బేగం వచ్చింది. ఇదిలా ఉండగా.. అస్కారి బేగంను ఓ గుర్తు తెలియని వ్యక్తి కలిశాడు. మగ బిడ్డను ఇస్తే రూ.50వేలు ఇస్తానని ఒప్పందం చేసుకున్నాడు. దీంతో ఈ నెల 5వ తేదీ రాత్రి 11.30 గంటల సమయంలో నూతన భవనం గ్రౌండ్ ఫ్లోర్‌లోని లేబర్ రూమ్ వద్ద రహమతున్నీసా బేగంకు జన్మించిన శిశువును అపహరించేందుకు ప్రయత్నించారు. అక్కడే విధులు నిర్వహిస్తున్న సెక్యూరిటీ సిబ్బంది, టీజీఎస్‌పీఎఫ్ పోలీసులు సమన్వయంతో శిశువు కిడ్నాప్ కాకుండా కాపాడారు. ఆ రోజు రాత్రి కిడ్నాప్‌నకు విఫలయత్నం చేసిన మహిళ నుంచి సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకొని వదిలి పెట్టారు. బుధవారం ఉదయం అస్కారి బేగం తిరిగి శిశువును అపహరించేందుకు దవాఖానకు రాగా.. సెక్యూరిటీ గార్డు గుర్తించి, సూపరింటెండెంట్‌కు, టీజీఎస్‌పీఎఫ్ పోలీసులకు సమాచారమిచ్చాడు. నిందితురాలిని పట్టుకొని సుల్తాన్‌బజార్ పోలీసులకు అప్పగించారు. పోలీసులు పాత నేరస్థురాలిగా గుర్తించి కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. ఆమెపై చార్మినార్ పీఎస్‌లో 4 కేసులు, మీర్‌చౌక్ పీఎస్‌లో ఒకటి, అబిడ్స్, తుకారాంగేట్, సుల్తాన్‌బజార్ పీఎస్‌లలో ఒక్కొక్క కేసు ఉన్నదని పోలీసులు తెలిపారు.

## ముగ్గురు నర్సులకు మెమోలు

దవాఖానలో శిశువు అపహరణ విఫలయత్నం ఘటన సమయంలో విధుల్లో ఉన్న ఒక హెడ్ నర్సు, ఇద్దరు స్టాఫ్ నర్సులకు దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ జాలెం అనురాధ మెమోలను జారీ చేశారు. విధి నిర్వహణలో ఉన్న సమయంలో అప్రమత్తంగా ఉండాలని, లేని పక్షంలో చర్యలు తప్పవని ఆమె సూచించారు. తమ వార్డులోని నవజాత శిశువును అపహరించేందుకు ఓ మహిళ యత్నించగా.. విధుల్లో ఉండి ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో పాటు అప్రమత్తం చేయలేని కారణంగా ఆ ముగ్గురికి మెమోలను జారీ చేసినట్టు తెలిపారు.

# దేవాలయాలపై ప్రత్యేక నిఘా పెట్టండి

## సీపీ అవినాశ్ మహంతి.. అత్తాపూర్ పీఎస్‌లో ఆకస్మిక తనిఖీ



బండ్లగూడ, నవంబర్ 7: దేవాలయాలపై ప్రత్యేక నిఘా పెట్టాలని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాశ్ మహంతి అత్తాపూర్ పోలీసులను ఆదేశించారు. బుధవారం రాత్రి ఆయన అత్తాపూర్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా సీపీ పలు కేసులపై ఆరా తీశారు. రౌడీషీటర్ల గురించి అడిగి తెలుసుకున్నారు. దేవాలయాలపై ఇటీవల కాలంలో జరుగుతున్న దాడుల నేపథ్యంలో ప్రత్యేక నిఘా పెట్టాలని పోలీసులకు సూచించినట్లు సీపీ తెలిపారు. సీపీ వచ్చిన సమయంలో డీసీపీ సీహెచ్. శ్రీనివాస్, ఏసీపీ తుల శ్రీనివాస్, ఇన్‌స్పెక్టర్ వెంకటరామిరెడ్డి, సిబ్బంది ఉన్నారు.

## తెల్లారితే పెండ్లి.. కట్నం డబ్బుతో వరుడు పరార్

మారేడ్‌పల్లి, నవంబర్ 7: తెల్లారితే పెండ్లి.. వధువు, వరుడి ఇండ్లల్లో గత వారం రోజులుగా పెండ్లి సందడి నెలకొన్నది. తెల్లారితే పెండ్లి ఉండటంతో రెండు కుటుంబాలు పెండ్లి ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. ఇంతలోనే పెండ్లి కొడుకు జంప్ అయ్యాడు. ఈ ఘటన మారేడ్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం.. మాదాపూర్‌కు చెందిన సందీప్ సాఫ్ట్‌వేర్ ఉద్యోగి. మారేడ్‌పల్లి ప్రాంతానికి చెందిన ఓ యువతితో అతడికి ఇటీవలే నిశ్చితార్థం జరిగింది. ఈ సమయంలో పెండ్లి కూతురు కుటుంబ సభ్యులు వరుడి కుటుంబ సభ్యులకు వరకట్నం కింద రూ.10 లక్షలు ఇచ్చారు. ఇరు కుటుంబాల సభ్యులు పెండ్లి ఏర్పాట్లలో బిజీ బిజీగా ఉన్నారు. శుక్రవారం పెండ్లి (ఈనెల 8వ తేదీ) జరగాల్సి ఉండగా.. వరడు ఎవ్వరికీ చెప్పకుండా ఫోన్ స్విచ్ఛాఫ్ చేసుకొని ఇంట్లో నుంచి పారిపోయాడు. విషయం తెలుసుకున్న వధువు కుటుంబ సభ్యులు మారేడ్‌పల్లి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## లైంగిక దాడి కేసులో 30 ఏండ్ల జైలుశిక్ష

నాంపల్లి క్రిమినల్ కోర్టులు, నవంబర్ 7 (నమస్తే తెలంగాణ): డబీర్‌పురా పోలీస్‌స్టేషన్ పరిధిలో నమోదైన లైంగిన దాడి కేసులో మీర్ గుల్జార్ (31)కు 30 ఏండ్ల జైలు శిక్షతో పాటు రూ. 10వేల జరిమానా విధిస్తూ నాంపల్లిలోని ప్రత్యేక పోక్సో కోర్టు జడ్జి టి.అనిత గురువారం తీర్పు వెల్లడించారు. జరిమానా చెల్లించని పక్షంలో అదనంగా 6 నెలల జైలు శిక్షను అనుభవించాల్సి ఉంటుందని తీర్పులో పేర్కొన్నారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాంరెడ్డి కథనం ప్రకారం.. నిందితుడు బాధిత బాలికకు అశ్లీల వీడియోలు చూపించి అఘాయిత్యానికి పాల్పడి తన కోరిక తీర్చుకున్నాడు. ఈ విషయాన్ని తల్లిదండ్రులకు చెప్పవద్దని హెచ్చరించాడు. బాలిక ద్వారా వివరాలు తెలుసుకున్న తల్లి డబీర్‌పురా పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసిన పోలీసులు.. దర్యాప్తు పూర్తి చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. పూర్వాపరాలను పరిశీలించిన న్యాయస్థానం నేరం రుజువు కావడంతో నిందితుడికి శిక్షను ఖరారు చేసింది.

## నగదుతో ఉడాయించిన కేర్ టేకర్

బంజారాహిల్స్, నవంబర్ 7: రోడ్డు ప్రమాదంలో గాయపడిన యువకుడికి కేర్‌టేకర్‌గా పనిచేస్తున్న ఓ వ్యక్తి నగదుతో ఉడాయించిన ఘటన బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. బంజారాహిల్స్ రోడ్ నం. 5లోని మై ఫెయిర్ అపార్ట్‌మెంట్స్‌లో నివాసముంటున్న రుహాన్ నాథన్ గత జనవరిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి కోమాలోకి వెళ్లాడు. అతడిని బంజారాహిల్స్‌లోని ఆసియన్ ట్రాన్స్ కేర్ రిహాబిలేషన్ సెంటర్‌లో చేర్చారు. అతడిని చూసుకునేందుకు అభయ్ అనే వ్యక్తి ముందుకు రావడంతో రుహాన్ నాథన్‌ను కుటుంబసభ్యులు రిహాబిలేషన్ సెంటర్ నుంచి డిశ్చార్జి చేసి ఇంటికి తీసుకొచ్చారు. అప్పటి నుంచి రుహాన్‌తో పాటే ఉంటున్న అభయ్.. అతడికి కేర్ టేకర్‌గా పనిచేస్తున్నాడు. బుధవారం తెల్లవారుజామున అభయ్ ఎవ్వరికీ చెప్పకుండా ఇంట్లోంచి వెళ్లిపోయాడు. కొద్ది సేపటి తర్వాత కొడుకు గదికి వచ్చిన తల్లి రోషిణి నాథన్‌కు అభయ్ కనిపించలేదు. డైనింగ్ టేబుల్‌పై పెట్టిన బ్యాగులో ఉండాల్సిన రూ.1 లక్ష నగదు కూడా మాయమైంది. అభయ్‌కు ఫోన్ చేయగా.. తాను పని మానేసి వెళ్తున్నానని, డబ్బులు తర్వాత ఇస్తానంటూ చెప్పి ఫోన్ స్విచ్ఛాఫ్ చేశాడు. తండ్రి ఎరోల్ నాథన్ గురువారం బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

## హోటల్ వ్యాపారంలో పెట్టుబడి..

బంజారాహిల్స్, నవంబర్ 7: హోటల్ వ్యాపారంలో పెట్టుబడి పెడితే లాభాలు ఇస్తానంటూ నమ్మించి మోసం చేసిన వ్యక్తిపై బంజారాహిల్స్ పోలీసులు చీటింగ్ కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. కరీంనగర్ జిల్లా గొల్లపల్లి మండలానికి చెందిన రాజేశ్ అనే వ్యాపారికి ఇటీవల మహ్మద్ అబ్దుల్ ఖదీర్ పరిచయమయ్యాడు. ఇద్దరం కలిసి బంజారాహిల్స్ రోడ్ నం.12లో 'ఆర్ ఇన్' పేరుతో హోటల్ పెడితే మంచి లాభాలు వస్తాయని ఖదీర్ నమ్మించడంతో రాజేశ్ ఈ ఏడాది ఫిబ్రవరిలో రూ.6 లక్షలు పెట్టుబడిగా పెట్టాడు. ఇద్దరి మధ్య 50 శాతం వాటాగా ఎంఓయూ రాసుకున్నారు. అయితే, హోటల్ ప్రారంభించిన 15 రోజులకే మూసేయడంతో పాటు రాజేశ్ పెట్టిన రూ.6 లక్షలకు అదనంగా 1.20 లక్షలు కలిపి తిరిగి ఇస్తానంటూ ఖదీర్ హామీ ఇచ్చాడు. నెలలు గడిచినా డబ్బులు తిరిగి ఇవ్వకపోగా.. ఇటీవల ఆ హోటల్‌ను ఇతరులకు విక్రయించాడు. తనవద్ద తీసుకున్న డబ్బుతో హోటల్ ఏర్పాటు చేయడంతో పాటు అధిక ధరకు ఇతరులకు విక్రయించి తనను మోసం చేసి తప్పించుకు తిరుగుతున్నాడంటూ బాధితుడు రాజేశ్ బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు నిందితుడు మహ్మద్ అబ్దుల్ ఖదీర్‌పై బీఎన్‌ఎస్ 318(4) సెక్షన్ కింద పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## మనీలాండరింగ్ కేసంటూ బెదిరింపు

### డిజిటల్ అరెస్ట్ చేసి.. రూ. 48 లక్షలు కాజేసిన సైబర్‌ఛీటర్స్

సిటీబ్యూరో, నవంబర్ 7(నమస్తే తెలంగాణ): ఢిల్లీ నుంచి సీబీఐ అధికారులం మాట్లాడుతున్నాం.. మీపై మనీ లాండరింగ్ కేసు నమోదయ్యింది.. అంటూ ఓ ప్రభుత్వ ఉద్యోగిని బెదిరించిన సైబర్‌నేరగాళ్లు డిజిటల్ అరెస్ట్ చేసి రూ. 48 లక్షలు కాజేశారు. పోలీసుల కథనం ప్రకారం.. బాధితుడికి సైబర్‌నేరగాళ్లు మీడియో కాల్ చేసి.. మీ బ్యాంకు ఖాతాలలో రూ. 20 కోట్ల నుంచి రూ. 30 కోట్ల వరకు డిపాజిట్ అయ్యాయి. మిమ్మల్ని విచారించాలంటూ హెచ్చరించారు. ఓ మహిళ కూడా అధికారినంటూ మాట్లాడుతూ.. ఈ విషయం ఎవ్వరికైనా చెబితే ఇబ్బంది పడుతారని భయపెట్టింది. వీడియో కాల్‌లో సుమారు 7 గంటల పాటు విచారణ పేరుతో భయపెట్టించారు. బాధితుడి వద్ద నుంచి బ్యాంకు ఖాతాలకు సంబంధించిన అన్ని వివరాలు తీసుకున్నారు. ఆర్‌బీఐ బ్యాంకు ఖాతాలోకి డబ్బు పంపించండి.. లేదంటే మిమ్మల్ని అరెస్ట్ చేయాల్సి వస్తుంది.. అంటూ బెదిరించారు. బాధితుడి ఫిక్స్‌డ్ డిపాజిట్లు రద్దు చేయించి రూ. 48 లక్షలు కాజేశారు. మీపై మఫ్టీలో ఉన్న పోలీసుల నిఘా కొనసాగుతుందంటూ భారీ మోసానికి పాల్పడ్డారు. బాధితుడు సీసీఎస్ సైబర్‌క్రైమ్ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## అత్తపై లైంగిక దాడి

పహాడీషరీఫ్, నవంబర్ 7: ఇంట్లో ఒంటరిగా ఉన్న అత్తపై లైంగిక దాడికి పాల్పడిన ఘటన బాలాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ సుధాకర్ కథనం ప్రకారం.. కొత్తపేట కాలనీకి చెందిన షాకీర్ ఎలక్ట్రీషియన్. అదే ప్రాంతానికి చెందిన యువతితో నాలుగేండ్ల కిందట వివాహం జరిగింది. ఈ నెల 4న షాకీర్ అత్తగారింటికి వెళ్లాడు. ఇంట్లో ఎవ్వరూ లేని విషయాన్ని గమనించిన నిందితుడు.. కూల్ డ్రింక్‌లో మత్తు మందును కలిపి అత్తకు ఇచ్చాడు. కూల్ డ్రింక్ తాగిన బాధితురాలు అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయింది. అదే అవకాశంగా భావించిన నిందితుడు.. ఆమెపై లైంగిక దాడికి పాల్పడ్డాడు. బాధితురాలు ఈ విషయాన్ని కుటుంబ సభ్యులకు చెప్పడంతో వారు గురువారం బాలాపూర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారని ఇన్‌స్పెక్టర్ తెలిపారు. నిందితుడి కోసం గాలిస్తున్నామన్నారు.


यूनियन बैंक ऑफ इंडिया | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా | భారత ప్రభుత్వ రంగ సంస్థ

# యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

రీజినల్ ఆఫీస్, కోటి, బ్యాంక్ స్ట్రీట్, హైదరాబాద్.

## హైపోతికేషన్ డీడ్ క్రింద బ్యాంకుకు సెక్యూరిటీగా తనఖాపెట్టబడిన వాహనాల అమ్మకం కొరకు ఇ–వేలం ప్రకటన

దిగువ పట్టికలో తెలిపిన విధంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) నుండి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు మిగిలిన బకాయిలను రాబట్టుకొనుట కొరకు బ్యాంక్/ సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టబడిన/ చార్జ్ చేయబడిన, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సెక్యూర్డ్ క్రెడిటార్‌చే స్వాధీనం చేసుకోబడిన దిగువ వాహనాలు ''ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా'', ''అక్కడ ఏమున్నదో అదే'' మరియు ''తిరిగి ఆశ్రయించ వీలులేని'' ప్రాతిపదికన **13-11-2024 మ॥ 1.00 గం. నుండి మ॥ 2.00 గం. వరకు** విక్రయించబడుతుందని సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు ఇందుమూలముగా తెలియజేయడమైనది. రుణగ్రహీత(లు)/ హామీదారు(లు), బకాయి మొత్తం, వాహనం సంక్షిప్త వివరణ, స్వాధీనత రకం, రిజర్వు ధర, బయానా దిగువ తెలియజేయబడినవి:

| క్ర. సం. | రుణగ్రహీత(లు)/ హామీదారు(లు) పేరు/బ్రాంచి | రాబట్టుకొను బకాయిలు | వాహనం పూర్తి వివరాలు | స్వాధీనత రకం | రిజర్వు ధర, బయానా, బిడ్ పెంపుదల |
|---|---|---|---|---|---|
| | వివరాలకు బ్రాంచి సర్వే ఆఫ్ ఇండియా - రఘు (9137563870)ను సంప్రదించండి | | | | |
| 1) | రుణగ్రహీత:<br>శ్రీ వినోద్ కుమార్ నేనావత్<br>A/c. No. 638706120000087 | రూ.6,58,545.93 + భవిష్యత్ వడ్డీ + ఇతర ఖర్చులు | వాహనం నెం. TS 07 UG 6719<br>తయారీ & మోడల్ మారుతి డిజైర్ డీజిల్ VDI<br>రిజిస్ట్రేషన్ తేది 04-01-2020<br>ఛాసిస్ నెం. MA3CZF03SKL608287<br>ఇంజిన్ నెం. D13A3568637<br>మీటర్ రీడింగ్ 2,56,731<br>కలర్ సిల్వర్, ఇంధనం వాడకం డీజిల్ | భౌతిక | రూ. 5,20,000.00<br>రూ. 52,000.00<br>రూ. 5,200.00 |
| 2) | రుణగ్రహీత:<br>శ్రీ వద్యావత్ కుమార్<br>A/c. No. 638706120000095 | రూ. 10,81,241.65 + భవిష్యత్ వడ్డీ + ఇతర ఖర్చులు | వాహనం నెం. TS 12 UC 8986<br>తయారీ & మోడల్ హోండా అమేజ్ 1.5 MT<br>రిజిస్ట్రేషన్ తేది 12-03-2020<br>ఛాసిస్ నెం. MAKDF65BGK4100525<br>ఇంజిన్ నెం. N15A12804252<br>మీటర్ రీడింగ్ 2,37,735<br>కలర్ సిల్వర్, ఇంధనం వాడకం డీజిల్ | భౌతిక | రూ. 4,00,000.00<br>రూ. 40,000.00<br>రూ. 4,000.00 |
| 3) | రుణగ్రహీత:<br>శ్రీ పచ్చిమట్ల మహేష్<br>A/c. No. 638706120000057 | రూ. 6,12,031.53 + భవిష్యత్ వడ్డీ + ఇతర ఖర్చులు | వాహనం నెం. TS 08 UG 0348<br>తయారీ & మోడల్ టాటా జెస్ట్ XMS<br>రిజిస్ట్రేషన్ తేది 27-07-2019<br>ఛాసిస్ నెం. MAT624030KPE02237<br>ఇంజిన్ నెం. 100A2000-0801243<br>మీటర్ రీడింగ్ 2,09,700<br>కలర్ సిల్వర్, ఇంధనం వాడకం డీజిల్ | భౌతిక | రూ. 3,80,000.00<br>రూ. 38,000.00<br>రూ. 3,800.00 |
| 4) | రుణగ్రహీత:<br>శ్రీ సాయికిరణ్ బి<br>A/c. No. 638706120000032 | రూ. 6,87,430.05 + భవిష్యత్ వడ్డీ + ఇతర ఖర్చులు | వాహనం నెం. TS 09 UC 3974<br>తయారీ & మోడల్ మారుతి టూర్ ఎస్ డీజిల్<br>రిజిస్ట్రేషన్ తేది 16-03-2019<br>ఛాసిస్ నెం. MA3FJEB1S00B92487AK<br>ఇంజిన్ నెం. D13A3454068<br>మీటర్ రీడింగ్ 1,85,682<br>కలర్ వైట్, ఇంధనం వాడకం డీజిల్ | భౌతిక | రూ. 3,50,000.00<br>రూ. 35,000.00<br>రూ. 3,500.00 |
| 5) | రుణగ్రహీత:<br>శ్రీ శ్రీను<br>A/c. No. 638706120000101 | రూ.8,27,992.11 + భవిష్యత్ వడ్డీ + ఇతర ఖర్చులు | వాహనం నెం. TS 07 UK 0486<br>తయారీ & మోడల్ మారుతి డిజైర్ VXI<br>రిజిస్ట్రేషన్ తేది 02-02-2021<br>ఛాసిస్ నెం. MA3CZF63SLA647354<br>ఇంజిన్ నెం. K12MN4653011<br>మీటర్ రీడింగ్ 96,183<br>కలర్ బ్లూ, ఇంధనం వాడకం పెట్రోల్ | భౌతిక | రూ. 5,20,000.00<br>రూ. 52,000.00<br>రూ. 5,200.00 |
| 6) | రుణగ్రహీత:<br>శ్రీ ఏరుగు రాజేష్ కుమార్<br>A/c. No. 638706120000071 | రూ. 5,46,120.48 + భవిష్యత్ వడ్డీ + ఇతర ఖర్చులు | వాహనం నెం. TS 07 UG 6031<br>తయారీ & మోడల్ మారుతి టూర్ ఎస్ డీజిల్<br>రిజిస్ట్రేషన్ తేది 11-11-2019<br>ఛాసిస్ నెం. MA3FJEB1S00C25419HK<br>ఇంజిన్ నెం. D13A3544095<br>మీటర్ రీడింగ్ 83,088<br>కలర్ వైట్, ఇంధనం వాడకం డీజిల్ | భౌతిక | రూ. 4,80,000.00<br>రూ. 48,000.00<br>రూ. 4,800.00 |
| 7) | రుణగ్రహీత:<br>శ్రీ గట్టు విష్ణు<br>A/c. No. 638706120000053 | రూ. 10,08,189.97 + భవిష్యత్ వడ్డీ + ఇతర ఖర్చులు | వాహనం నెం. TS 08 UG 0317<br>తయారీ & మోడల్ టాటా జెస్ట్ XM QJET<br>రిజిస్ట్రేషన్ తేది 24-07-2019<br>ఛాసిస్ నెం. MAT624031KPC01186<br>ఇంజిన్ నెం. 100A2000 07XXXXX<br>మీటర్ రీడింగ్ 2,38,931<br>కలర్ వైట్, ఇంధనం వాడకం డీజిల్ | భౌతిక | రూ. 3,40,000.00<br>రూ. 34,000.00<br>రూ. 3,400.00 |
| 8) | రుణగ్రహీత:<br>శ్రీ గౌరి వెంకటేశ్వర్లు<br>A/c. No. 638706120000046 | రూ.5,43,050.69 + భవిష్యత్ వడ్డీ + ఇతర ఖర్చులు | వాహనం నెం. TS 07 UG 3330<br>తయారీ & మోడల్ టాటా జెస్ట్ XM<br>రిజిస్ట్రేషన్ తేది 20-05-2019<br>ఛాసిస్ నెం. MAT624031KPC01121<br>ఇంజిన్ నెం. 100A2000 07XXXXX<br>మీటర్ రీడింగ్ 2,33,301<br>కలర్ సిల్వర్, ఇంధనం వాడకం డీజిల్ | భౌతిక | రూ. 3,40,000.00<br>రూ. 34,000.00<br>రూ. 3,400.00 |
| 9) | రుణగ్రహీత:<br>శ్రీ గోవర్ధన్ గౌడ్<br>A/c. No. 638706120000082 | రూ.5,40,803.66 + భవిష్యత్ వడ్డీ + ఇతర ఖర్చులు | వాహనం నెం. TS 07 UG 6513<br>తయారీ & మోడల్ టాటా జెస్ XE QJET<br>రిజిస్ట్రేషన్ తేది 18-12-2019<br>ఛాసిస్ నెం. MAT624004KPJ03561<br>ఇంజిన్ నెం. 100A2000-0805889<br>మీటర్ రీడింగ్ 1,53,229<br>కలర్ వైట్, ఇంధనం వాడకం డీజిల్ | భౌతిక | రూ. 3,10,000.00<br>రూ. 31,000.00<br>రూ. 3,100.00 |
| 10) | రుణగ్రహీత:<br>శ్రీ ఎన్. రవికిరణ్<br>A/c. No. 638706120000076 | రూ.6,65,275.12 + భవిష్యత్ వడ్డీ + ఇతర ఖర్చులు | వాహనం నెం. TS 07 UG 4698<br>తయారీ & మోడల్ టాటా జెస్ XE QJET<br>రిజిస్ట్రేషన్ తేది 12-02-2020<br>ఛాసిస్ నెం. MAT624004KPH03266<br>ఇంజిన్ నెం. 100A2000-0805458<br>మీటర్ రీడింగ్ 1,93,626<br>కలర్ వైట్, ఇంధనం వాడకం డీజిల్ | భౌతిక | రూ. 3,20,000.00<br>రూ. 32,000.00<br>రూ. 3,200.00 |
| 11) | రుణగ్రహీత:<br>శ్రీ రవి బిక్కినేటి<br>A/c. No. 638706120000042 | రూ. 9,66,046.28 + భవిష్యత్ వడ్డీ + ఇతర ఖర్చులు | వాహనం నెం. TS 08 UE 9068<br>తయారీ & మోడల్ టాటా జెస్ట్ XMS<br>రిజిస్ట్రేషన్ తేది 16-04-2019<br>ఛాసిస్ నెం. MAT624030KPB00498<br>ఇంజిన్ నెం. 100A2000 07XXXXX<br>మీటర్ రీడింగ్ 2,42,678<br>కలర్ సిల్వర్, ఇంధనం వాడకం డీజిల్ | భౌతిక | రూ. 3,60,000.00<br>రూ. 36,000.00<br>రూ. 3,600.00 |
| 12) | రుణగ్రహీత:<br>శ్రీ దొడ్డిగళ్ల దీనానాథ్<br>A/c. No. 638706120000085 | రూ. 7,51,366.55 + భవిష్యత్ వడ్డీ + ఇతర ఖర్చులు | వాహనం నెం. TS 10 UC 3299<br>తయారీ & మోడల్ టాటా జెస్ XE QJET<br>రిజిస్ట్రేషన్ తేది 07-12-2019<br>ఛాసిస్ నెం. MAT624004KPK03891<br>ఇంజిన్ నెం. 100A2000 - 0808214<br>మీటర్ రీడింగ్ 1,04,862<br>కలర్ వైట్, ఇంధనం వాడకం డీజిల్ | భౌతిక | రూ. 3,00,000.00<br>రూ. 30,000.00<br>రూ. 3,000.00 |
| 13) | రుణగ్రహీత:<br>శ్రీ ఎనగందుల నవీన్<br>A/c. No. 638706120000061 | రూ. 7,94,682.20 + భవిష్యత్ వడ్డీ + ఇతర ఖర్చులు | వాహనం నెం. TS 07 UG 4802<br>తయారీ & మోడల్ టాటా జెస్ XE QJET<br>రిజిస్ట్రేషన్ తేది 19-08-2019<br>ఛాసిస్ నెం. MAT624004KPD01929<br>ఇంజిన్ నెం. 100A2000-0799882<br>మీటర్ రీడింగ్ 1,72,391<br>కలర్ వైట్, ఇంధనం వాడకం డీజిల్ | భౌతిక | రూ. 3,20,000.00<br>రూ. 32,000.00<br>రూ. 3,200.00 |
| 14) | రుణగ్రహీత:<br>శ్రీ మైసగళ్ల సాయిబాబా<br>A/c. No. 638706120000008 | రూ. 7,12,059.29 + భవిష్యత్ వడ్డీ + ఇతర ఖర్చులు | వాహనం నెం. TS 08 UG 5624<br>తయారీ & మోడల్ మారుతి టూర్ ఎస్ డీజిల్<br>రిజిస్ట్రేషన్ తేది 27-06-2018<br>ఛాసిస్ నెం. MA3FJEB1S00B50634DJ<br>ఇంజిన్ నెం. D13A3299412<br>మీటర్ రీడింగ్ 2,79,123<br>కలర్ వైట్, ఇంధనం వాడకం డీజిల్ | భౌతిక | రూ. 3,80,000.00<br>రూ. 38,000.00<br>రూ. 3,800.00 |
| | వివరాలకు బ్రాంచి దిల్‌సుఖ్‌నగర్ 1 - వంశీధర్ (8369845620)ను సంప్రదించండి | | | | |
| 15) | రుణగ్రహీత:<br>శ్రీ స్నేహ ఎనుముల<br>A/c. No. 456206520000275 | రూ. 7,90,795 + భవిష్యత్ వడ్డీ + ఇతర ఖర్చులు | వాహనం నెం. TS 08 JP 1906<br>తయారీ & మోడల్ టాటా పంచ్<br>రిజిస్ట్రేషన్ తేది 25-02-2023<br>ఛాసిస్ నెం. MAT634002NPJX8145<br>ఇంజిన్ నెం. REVTRN10JXXMG7948<br>మీటర్ రీడింగ్ 6,441<br>కలర్ గ్రే, ఇంధనం వాడకం పెట్రోల్ | భౌతిక | రూ. 4,50,000.00<br>రూ. 45,000.00<br>రూ. 4,500.00 |
| 16) | రుణగ్రహీత:<br>శ్రీ లొంక రవీందర్<br>A/c. No.45620 6120049098 | రూ.5,53,868.38 + భవిష్యత్ వడ్డీ + ఇతర ఖర్చులు | వాహనం నెం. TS 11 UB 9245<br>తయారీ & మోడల్ మారుతి టూర్ ఎస్ డీజిల్<br>రిజిస్ట్రేషన్ తేది 08-08-2018<br>ఛాసిస్ నెం. MA3FJEB1S00B58847<br>ఇంజిన్ నెం. D13A3335936<br>మీటర్ రీడింగ్ 2,92,646<br>కలర్ వైట్, ఇంధనం వాడకం డీజిల్ | భౌతిక | రూ. 4,00,000.00<br>రూ. 40,000.00<br>రూ. 4,000.00 |
| 17) | రుణగ్రహీత:<br>శ్రీ దుంపల శ్రీరాములు<br>A/c. No.456206 120049082 | రూ.3,59,301.03 + భవిష్యత్ వడ్డీ + ఇతర ఖర్చులు | వాహనం నెం. TS 08 UE 5615<br>తయారీ & మోడల్ టాటా ఇండిగో ECS LX COMMON RAIL<br>రిజిస్ట్రేషన్ తేది 27-06-2018<br>ఛాసిస్ నెం. MAT601469HPC11584<br>ఇంజిన్ నెం. 1.4CRAIL08CSYW04359<br>కలర్ సిల్వర్, ఇంధనం వాడకం డీజిల్ | భౌతిక | రూ. 90,000.00<br>రూ. 9,000.00<br>రూ. 900.00 |
| | వివరాలకు బ్రాంచి మీర్‌పేట్ - కృష్ణ శేఖర్ (8985001644)ను సంప్రదించండి | | | | |
| 18) | రుణగ్రహీత:<br>శ్రీ గుల్లకుంట్ల శ్రవణ్<br>A/c. No.1341 16520000031 | రూ. 8,26,925.99 + భవిష్యత్ వడ్డీ + ఇతర ఖర్చులు | వాహనం నెం. TS 07 JD 6477<br>తయారీ & మోడల్ మారుతి విటారా బ్రెజ్జా<br>రిజిస్ట్రేషన్ తేది 11-02-2022<br>ఛాసిస్ నెం. MA3NYFJ1SNB897019<br>ఇంజిన్ నెం. K15BN4226525<br>కలర్ రెడ్, ఇంధనం వాడకం పెట్రోల్ | భౌతిక | రూ. 7,00,000.00<br>రూ. 70,000.00<br>రూ. 7,000.00 |
| | వివరాలకు బ్రాంచి గాయత్రీ నగర్ - భాను ప్రసాద్ (9137461020)ను సంప్రదించండి | | | | |
| 19) | రుణగ్రహీత:<br>శ్రీ కత్రోతు సాయికుమార్<br>A/c. No.6102 06120000056 | రూ.3,00,760.13 + భవిష్యత్ వడ్డీ + ఇతర ఖర్చులు | వాహనం నెం. TS 07 UG 7427<br>తయారీ & మోడల్ హుందాయ్ ఎక్సెంట్<br>రిజిస్ట్రేషన్ తేది 10-02-2020<br>ఛాసిస్ నెం. MALA741ELKM390618J<br>ఇంజిన్ నెం. D3FBKM878788<br>కలర్ వైట్, ఇంధనం వాడకం డీజిల్ | భౌతిక | రూ. 2,10,000.00<br>రూ. 21,000.00<br>రూ. 2,100.00 |
| | వివరాలకు బ్రాంచి హైకోర్టు - రాకేష్ (9372134760)ను సంప్రదించండి | | | | |
| 20) | రుణగ్రహీత:<br>శ్రీ జి.భాస్కర్ రెడ్డి<br>A/c. No.34760 6120000352 | రూ.8,07,634.14 + భవిష్యత్ వడ్డీ + ఇతర ఖర్చులు | వాహనం నెం. TS 07 UE 4107<br>తయారీ & మోడల్ చెవరోలెట్ బీట్ LS<br>రిజిస్ట్రేషన్ తేది 19-07-2017<br>ఛాసిస్ నెం. MA6BFBDNGGT005422<br>ఇంజిన్ నెం. Z2161105GY7X0282<br>కలర్ గ్రే, ఇంధనం వాడకం డీజిల్ | భౌతిక | రూ. 50,000.00<br>రూ. 5,000.00<br>రూ. 500.00 |
| 21) | రుణగ్రహీత:<br>శ్రీ కె.పవన్ కుమార్<br>A/c. No.34760 6120000437 | రూ. 5,88,640.71 + భవిష్యత్ వడ్డీ + ఇతర ఖర్చులు | వాహనం నెం. TS 31 T 6660<br>తయారీ & మోడల్ మారుతి టూర్ ఎస్ డీజిల్<br>రిజిస్ట్రేషన్ తేది 13-12-2019<br>ఛాసిస్ నెం. MA3FJEB1S00C 32883KK<br>ఇంజిన్ నెం. D13A3556560<br>మీటర్ రీడింగ్ 1,05,370<br>కలర్ వైట్, ఇంధనం వాడకం డీజిల్ | భౌతిక | రూ. 4,20,000.00<br>రూ. 42,000.00<br>రూ. 4,200.00 |
| 22) | రుణగ్రహీత:<br>శ్రీ జేతావత్ భాస్కర్<br>A/c. No.34760 6120000430 | రూ. 4,15,211.91 + భవిష్యత్ వడ్డీ + ఇతర ఖర్చులు | వాహనం నెం. TS 09 UC 7038<br>తయారీ & మోడల్ మారుతి టూర్ ఎస్ డీజిల్<br>రిజిస్ట్రేషన్ తేది 16-10-2019<br>ఛాసిస్ నెం. MA3FJEB1S00<br>ఇంజిన్ నెం. D13A35XXXXX<br>మీటర్ రీడింగ్ 3,18,620<br>కలర్ వైట్, ఇంధనం వాడకం డీజిల్ | భౌతిక | రూ. 3,70,000.00<br>రూ. 37,000.00<br>రూ. 3,700.00 |
| 23) | రుణగ్రహీత:<br>శ్రీ బరిగెల వెంకటేష్<br>A/c. No.34760 6120000423 | రూ. 5,71,173.73 + భవిష్యత్ వడ్డీ + ఇతర ఖర్చులు | వాహనం నెం. TS 07 UG 3933<br>తయారీ & మోడల్ టొయోటా ఇతియోస్<br>రిజిస్ట్రేషన్ తేది 22-05-2019<br>ఛాసిస్ నెం. MBJB49BT1001953030219<br>ఇంజిన్ నెం. IND1BO1536<br>మీటర్ రీడింగ్ 3,15,080<br>కలర్ బ్లూ, ఇంధనం వాడకం డీజిల్ | భౌతిక | రూ. 4,70,000.00<br>రూ. 47,000.00<br>రూ. 4,700.00 |
| 24) | రుణగ్రహీత:<br>శ్రీ ఎ.వెంకటేష్<br>A/c. No.3476 06120000440 | రూ. 4,58,259.33 + భవిష్యత్ వడ్డీ + ఇతర ఖర్చులు | వాహనం నెం. TS 32 T 5619<br>తయారీ & మోడల్ మారుతి టూర్ ఎస్ డీజిల్<br>రిజిస్ట్రేషన్ తేది 12-12-2019<br>ఛాసిస్ నెం. MA3FJEB1S00C38421KK<br>ఇంజిన్ నెం. D13A3565239<br>మీటర్ రీడింగ్ 1,14,539<br>కలర్ వైట్, ఇంధనం వాడకం డీజిల్ | భౌతిక | రూ. 4,10,000.00<br>రూ. 41,000.00<br>రూ. 4,100.00 |
| 25) | రుణగ్రహీత:<br>శ్రీ మొహమ్మద్ అబ్దుల్ కబీర్<br>A/c. No.347606 120000358 | రూ. 5,68,533.21 + భవిష్యత్ వడ్డీ + ఇతర ఖర్చులు | వాహనం నెం. TS 12 UB 3865<br>తయారీ & మోడల్ ఫోర్డ్ ఫిగో ఆస్పైర్ 1.5S TDCI<br>రిజిస్ట్రేషన్ తేది 25-07-2017<br>ఛాసిస్ నెం. MAJZXXMTKZGY33703<br>ఇంజిన్ నెం. GY33703<br>మీటర్ రీడింగ్ 1,54,768<br>కలర్ వైట్, ఇంధనం వాడకం డీజిల్ | భౌతిక | రూ. 1,40,000.00<br>రూ. 14,000.00<br>రూ. 1,400.00 |
| 26) | రుణగ్రహీత:<br>శ్రీ మల్లాది సత్తిబాబు<br>A/c. No.347606 120000438 | రూ. 6,45,258.83 + భవిష్యత్ వడ్డీ + ఇతర ఖర్చులు | వాహనం నెం. TS 07 UJ 0388<br>తయారీ & మోడల్ మారుతి టూర్ ఎస్ డీజిల్<br>రిజిస్ట్రేషన్ తేది 21-11-2019<br>ఛాసిస్ నెం. MA3FJEB1S00C26428HK<br>ఇంజిన్ నెం. D13A3541562<br>మీటర్ రీడింగ్ 2,09,817<br>కలర్ వైట్, ఇంధనం వాడకం డీజిల్ | భౌతిక | రూ. 4,00,000.00<br>రూ. 40,000.00<br>రూ. 4,000.00 |
| | వివరాలకు బ్రాంచి చార్మినార్ - అనిరుధ్ (9676868319)ను సంప్రదించండి | | | | |
| 27) | రుణగ్రహీత:<br>శ్రీ టి.సునీల్ సింగ్<br>A/c. No.00901 6120000002 | రూ. 5,15,236.74 + భవిష్యత్ వడ్డీ + ఇతర ఖర్చులు | వాహనం నెం. TS 11 UD 1876<br>తయారీ & మోడల్ మారుతి ఈకో<br>రిజిస్ట్రేషన్ తేది 03-11-2022<br>ఛాసిస్ నెం. MA3ERLF1S00A94583JN<br>ఇంజిన్ నెం. G12BN1166379<br>మీటర్ రీడింగ్ 2,912<br>కలర్ వైట్, ఇంధనం వాడకం పెట్రోల్ | భౌతిక | రూ. 3,00,000.00<br>రూ. 30,000.00<br>రూ. 3,000.00 |
| | వివరాలకు బ్రాంచి బోడుప్పల్ - భరత్ (9246481491)ను సంప్రదించండి | | | | |
| 28) | రుణగ్రహీత:<br>శ్రీ నాగునూరి నరేందర్<br>A/c. No.1556 16520000273 | రూ. 6,70,588.30 + భవిష్యత్ వడ్డీ + ఇతర ఖర్చులు | వాహనం నెం. TS 08 JS 9873<br>తయారీ & మోడల్ మారుతి వ్యాగన్ ఆర్ ZXI<br>రిజిస్ట్రేషన్ తేది 07-07-2023<br>ఛాసిస్ నెం. MA3JMTC1SPD896212<br>ఇంజిన్ నెం. K12NN9191607<br>కలర్ బిపిజి రెడ్ అండ్ ఆర్ ఎంఎన్ బ్లాక్, ఇంధనం వాడకం పెట్రోల్ | భౌతిక | రూ. 4,35,000.00<br>రూ. 43,500.00<br>రూ. 4,350.00 |
| | వివరాలకు బ్రాంచి దిల్‌సుఖ్‌నగర్ 3 - శ్రీనివాస్ (9321706712)ను సంప్రదించండి | | | | |
| 29) | రుణగ్రహీత:<br>శ్రీ ధనావత్ శ్రీనివాస్ నాయక్<br>A/c. No.56077 1000174505 | రూ. 3,34,996.55 + భవిష్యత్ వడ్డీ + ఇతర ఖర్చులు | వాహనం నెం. TS 07 UE 1702<br>తయారీ & మోడల్ ఫోర్డ్ ఫిగో ఆస్పైర్<br>రిజిస్ట్రేషన్ తేది 10-01-2017<br>ఛాసిస్ నెం. MAJZXXMTKZGS43113<br>ఇంజిన్ నెం. GSXXXXX<br>కలర్ ఇన్‌గాట్ సిల్వర్, ఇంధనం వాడకం డీజిల్ | భౌతిక | రూ. 2,35,000.00<br>రూ. 23,500.00<br>రూ. 2,350.00 |

వేలం ఆన్‌లైన్ పోర్టల్ – **https://www.bankeauctions.com**

**వేలం తేది: 13-11-2024న మ॥ 1.00 గం. నుండి మ॥ 2.00 గం. వరకు.** **బయానాను 12.11.2024న సా॥ 4.00 గం.లోగా చెల్లించవలెను.**

**ఇ–వేలంకు సంబంధించిన వివరాలకు సంప్రదించండి: 9948182222.**

కాగోరు బిడ్డర్లు ఇ–వేలం తేదీకి ముందు విక్రయించనున్న వాహనంను తనిఖీ చేసుకోవచ్చును. బిడ్‌ను దాఖలు చేసే ముందు వాహనంను తనిఖీ చేసుకొని, తమకుతాము సంతృప్తి చెందుట బిడ్డర్ల బాధ్యత. ఎవరేని వ్యక్తి పాల్గొంటున్నట్లయితే అమ్మకం యొక్క అన్ని అంశాల క్రింద వాహనాలు మరియు వాహనాలను ప్రభావితం చేసే బకాయిలకు సంబంధించి బిడ్డర్లు తమకుతాము పూర్తిగా సంతృప్తి చెందినట్లుగా భావించబడును.
బిడ్డర్లు 12–11–2024 (సా॥ 4.00 గం.) లోగా సంబంధిత బ్రాంచీల వద్ద KYC డాక్యుమెంట్లతో సహా బిడ్ రిక్వెస్ట్ ఫారంను దాఖలు చేయవలెను.
బిడ్డర్లు ''యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, హైదరాబాద్'' పేరున తీసిన డిడి రూపంలో బయానాను చెల్లించాలి. బిడ్డర్లు వాహనం బయానాతో సహా ప్రతీ వాహనం కొరకు విడి బిడ్ ఫారం దాఖలు చేయవలెను. వేలం రిజర్వు ధర వద్ద ప్రారంభమగును. బిడ్డర్లు ''బిడ్ పెంపుదల మొత్తం'' యొక గుణిజాలలో బిడ్ మొత్తంను పెంచవలెను. గెలుపొందిన బిడ్డరు వేలం తేదీ నుండి తరువాత పని రోజులోగా మిగిలిన మొత్తంను డిపాజిట్ చేయవలెను. నిర్ణీత సమయంలోగా మిగిలిన మొత్తం చెల్లించడంలో విఫలమైనచో బయానా మొత్తంను జప్తు చేసుకోబడును. ఏకారణాలు తెలియజేయకుండా ఇ–వేలంను వాయిదావేయు/రద్దుచేయు లేదా నియమనిబంధనలను మార్పు చేయుటకు బ్యాంకుకు హక్కు కలదు. కాగోరు బిడ్డర్లు వారి బిడ్‌ను దాఖలు చేసే ముందు వాహనంను గురించి తమ స్వంత వ్యక్తిగత విచారణ చేసుకోవలెను. సదరు ఇ–వేలం ప్రకటన వాహన విక్రయంనకు సదరు బ్యాంకు ఏదేని నిబద్ధత లేదా ఏదేని ప్రాతినిధ్యం వహించదు మరియు వహించినట్లుగా భావించబడదు. ఏదేని మూడవ పార్టీ క్లెయింలు/హక్కులు/బకాయిలకు సెక్యూర్డ్ క్రెడిటార్ ఏవిధంగానూ బాధ్యత వహించరు. తదుపరి వివరాలకు సంబంధిత బ్రాంచీలను సంప్రదించండి.

**తేది: 06-11-2024, ప్రదేశం: హైదరాబాద్.** **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**